నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | మంగళవారం 2-3-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 180 | పేజీలు:4 | వెల: రూ.1/-

దేశవ్యాప్తంగా మలిదశ కరోనా వ్యాక్సిన్ ప్రారంభం

ఎయిమ్స్‌లో టీకా తీసుకున్న ప్రధాని
శాస్త్రవేత్తల కృషిని అభినందించిన మోడీ
చెన్నైలో వ్యాక్సిన్ వేయించుకున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య
హుజూరాబాద్‌లో టీకా వేయించుకున్న ఈటెల రాజేందర్
సెకండ్ వేవ్ లేదన్న మంత్రి ఈటెల
ఎన్నికల హామీ మేరకు అందరికి ఉచిత టీకా వేయిస్తామన్న నితీశ్

న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి1 (ఆర్ఎన్ఎ): రెండోదశ వ్యాక్సినేషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు వ్యాక్సిన్ వేయించుకున్నారు. ఢిల్లీలో ప్రధాని మోడీ వ్యాక్సిన్ వేయించుకున్నారు. తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్ హుజూరాబాద్‌లోని ప్రాంతీయ దవాఖానలో కొవిషీల్డ్ టీకా తొలి డోసు వేయించుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎయిమ్స్‌లో ఈరోజు కరోనా టీకా తొలిడోసు తీసుకున్నారు. భారత్ బయోటెక్ తయారు చేసిన కొవాగ్జిన్‌ను ప్రధాని వేయించుకున్నారు. ఈ సందర్భంగా కరోనాపై జరుగుతున్న పోరులో శాస్త్రవేత్తలు, డాక్టర్లు చేస్తున్న కృషిని ప్రధాని కొనియాడారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కరోనాను తరమి కొట్టే క్రమంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు కరోనా టీకా వేయించు కోవాలని ఆయన కోరారు. సమష్టి కృషితోనే కరోనా కట్టడి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే దేశీయంగా తయారైన భారత్ బయోటెక్ కోవాగ్జిన్ టీకాను ప్రధాని మోడీ వేయించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలో ఒక నర్సు ప్రధానికి టీకా వేస్తూ కనిపిస్తున్నారు. పీ నివేద అనే ఈ నర్సు మోదీ తనతో ఏమన్నారో తెలియజేశారు. ప్రధాని మోదీ భారత్ బయోటెక్ వ్యాక్సిన్ తొలి డోసు టీకా తీసుకున్నారు. రెండవ డోసు 28 రోజుల తరువాత ఇవ్వాల్సివుంది. టీకా తీసుకున్న తరువాత మోదీ తనకు టీకా వేసినట్టే తెలియలేదని ఆమెతో అన్నారు. కాగా నర్సు నివేద పుదుచ్చేరికి నివాసి. మోదీకి టీకా వేస్తున్నప్పుడు ఆయన వెనక కేరళకు చెందిన నర్సు ఉన్నారు.

ప్రధాని మోదీకి టీకా వేయడంతో దేశ వ్యాప్తంగా రెండవ దశ వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. కరోనా వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు భారత ప్రభుత్వం అందిస్తున్న కరోనా వ్యాక్సిన్‌ను ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు చెన్నైలో తీసుకున్నారు. గత మూడు రోజులుగా తమిళనాడులో పర్యటిస్తున్న వెంకయ్య.. సోమవారం ఉదయం చెన్నైలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఏర్పాటుచేసిన కేంద్రంలో వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈ విషయాన్ని తన ఫొటోలతో సహా ఆయనే ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. రెండో డోసును 28 రోజుల తర్వాత తీసుకోవాల్సి ఉంటుందని వెంకయ్య తెలిపారు. అర్హులైన వారందరూ కోవిడ్ వాక్సిన్ తీసుకుని కొవిడ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న యుద్ధంలో భాగస్వాములు కావాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వివిధ దేశాలకు మన దేశం నుంచి కరోనా వ్యాక్సిన్ సరఫరా అవుతుండటం భారతీయుడిగా గర్విస్తున్నన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా వ్యాక్సిన్ సరఫరాకు మన దేశం ముందుకు రావడం హర్షించదగిన విషయమని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ కరోనా వ్యాక్సిన్ తీసుకున్నారు. రెండో దశ వ్యాక్సినేషన్‌లో భాగంగా హుజూరాబాద్‌లోని ప్రాంతీయ దవాఖానలో కొవిషీల్డ్ టీకా తొలి డోసు వేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరోనా రెండో దశ వ్యాప్తి లేదని చెప్పారు. 60 ఏండ్లు పైబడినవారితోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు టీకా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కరోనా వ్యాక్సిన్‌పై అపోహలు వద్దని సూచించారు. అర్హులైన వారంతా టీకా కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న దవాఖానల్లో టీకా వేయించుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడుత కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రారంభమయ్యింది. ఇందులో భాగంగా 60 ఏండ్లు పైబడివారితోపాటు దీర్ఘకాలి వ్యాధిగ్రస్థులకు టీకాలు వేయనున్నారు. రెండు కేటగిరీల్లో 50 లక్షల మంది ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలిరోజు 90 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి టీకా పంపిణీ చేస్తారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని అందరికీ కరోనా వ్యాక్సిన్ ఉచితంగా అందించనున్నట్లు నాడు నితీష్ కుమార్ హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోనున్నట్లు ముఖ్యమంత్రి నితీష్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రులలోనూ కరోనా టీకా ప్రజలకు ఉచితంగా వేయనున్నారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరించనుంది. ముఖ్యమంత్రి నితీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. బీహార్ సీఎం నితీష్ కుమార్ పుట్టినరోజు కావడంతో పాటు మరోవైపు ఆయన కరోనా టీకా మొదటి డోసు తీసుకోనున్నారు.

కేసీఆర్‌తోనే పెద్దగట్టు జాతరకు ప్రాధాన్యం

యాదవులపై ఉన్న ప్రేమతో నిధుల కేటాయింపు
జాతరలో ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేసిన మంత్రులు

సూర్యాపేట,మార్చి1(ఆర్ఎన్ఎ): పెద్దగట్టు జాతర ప్రాశస్త్యాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. యాదవులపై ఉన్న ప్రేమతో జాతరకు భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పెద్దగట్టు జాతరలో సకల సదుపాయాల కల్పనపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. భక్తులు భారీగా తరలివచ్చినా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్వరాష్ట్రంలో పెద్దగట్టు జాతర కన్నుల పండువగా సాగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. 'భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 50 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించాం. సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశాం. కరోనా నేపథ్యంలో శానిటేషన్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పరిశుభ్రతను తొలిప్రాధాన్య అంశంగా తీసుకొని జాతర పరిసరాలను సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం జలాల రాకతో రైతులు సంతోషంగా జాతర జరుపుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. తమ పొలాలు పచ్చగా మారడంతో రైతుల సంతోషం లింగమంతుల స్వామి జాతరలో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. యాదవ సోదరులపై సీఎం కేసీఆర్‌కు ఎనలేని ప్రేమ ఉందని ఆయన అన్నారు. ఆ ప్రేమతోనే ఈ జాతరకు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేశారని మంత్రి తెలిపారు. జాతర సందర్భంగా భక్తుల కోసం 24 గంటల నిరంతర తాగు నీరు, విద్యుత్ సరఫరానును ఏర్పాటు చేసామని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. జాతర అత్యంత వైభవంగా సాగుతుందన్నారు.పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర వైభవంగా సాగుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పెద్దగట్టును సీఎం కేసీఆర్ చాలా అభివృద్ధి చేశారని తలసాని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత సుభిక్షంగా చేయాలని యాదవుల ఇలవేల్పు లింగమంతుల స్వామిని కోరుకున్నానని తలసాని తెలిపారు. తెలంగాణ దేవాలయా లకు సీఎం కేసీఆర్ పునర్ వైభవం తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులకు తాగునీరు, వసతులు కల్పించిన మంత్రి జగదీశ్ రెడ్డికి యాదవ సామాజికవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు ఇలవేల్పు లింగమంతుల స్వామి కరుణాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. స్వరాష్ట్రంలో ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. యాదవులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారని, సంక్షేమ పథకాల్లోనూ పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంత్రులకు స్వాగతం పలికారు. జడ్పీ చైర్మపర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్,చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలితా ఆనంద్ తదితరులు వారి వెంట ఉన్నారు. పెద్దగట్టు జాతరలో ఓలింగా నామస్మరణ భక్తులను ఉర్రూతలూగిస్తున్నది. భారీగా భక్తులు తరలివచ్చారు.

ఎమ్మెల్సీ ప్రచారంలో దిల్‌రాజును ఓటడిగిన వాణిదేవి

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): రంగారెడ్డి-హైదరాబాద్-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సురభి వాణీదేవి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క ఓటరును కలుసుకునేలా కార్యక్రమాలు రూపొందించుకుంటున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభల్లో పాల్గొంటూనే, వ్యక్తిగతంగా ఓటర్లను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆమె సోమవారం ఉదయం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. తనకు మొదటి ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలన్నారు. పార్కులో మార్నింగ్ వాక్‌కు వచ్చిన ప్రముఖ నిర్మాత దిల్ రాజును ఓటు వేయాల్సిందిగా కోరారు. ఆయనతో పాటు అక్కడికి వచ్చిన వాకర్స్‌ను ఆమె ఓట్లు అర్థించారు.

యువతి ఆత్మహత్య

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): నగరంలోని రాజేంద్రనగర్ గంధంగూడా వీకర్ సెక్షన్ కాలనీలో విషాదం చోటు చేసుకుంది. దివ్య అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో బాత్ రూమ్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని యువతి బలవన్మరణానికి పాల్పడింది. బాత్ రూమ్‌లోనే యువతి కాలి బూడిదైపోయింది. దీంతో తల్లిదండ్రులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొన్న నార్సింగీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

బోధన్ పాస్‌పోర్టు కేసులో దర్యాప్తు ముమ్మరం

72 నకిలీ పాస్‌పోర్టు గుర్తింపు..పోలీసుల ప్రమేయంపై ఆరా

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): బోధన్ పాస్‌పోర్టుల కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. దేశానికి అక్రమంగా వచ్చిన బంగ్లాదేశీయులు తప్పుడు చిరునామాలు, ధ్రువీకరణలతో పాస్‌పోర్టులు పొందడాన్ని కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలు సీరియస్‌గా తీసుకుంటున్నాయి. స్థానికుల సహకారంతో... ఇప్పటిదాకా మొత్తం 72 పాస్‌పోర్టులను విదేశీయులు తప్పుడు ఆధార్, ఇతర ఐడీ కార్డులతో పొందారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇంకా ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉందన్న విషయం ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రతీ పాస్‌పోర్టు క్లియరెన్స్‌కు స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) పోలీసులు రూ.పది వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. అయితే, ఇంత తక్కువ మొత్తానికే పాస్‌పోర్టుల జారీకి సహకరిస్తారా? అన్న అనుమానాలు పోలీసుశాఖలో తలెత్తుతున్నాయి. కచ్చితంగా దీని వెనక పెద్ద రాజకీయ నేతలే ఉండి ఉంటారని, వారి అభయం, ఒత్తిడి కారణంగానే ఎస్బీ పోలీసులు ఈ పనికి పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బోధన్ ప్రాంతంలో పాస్‌పోర్టుల జారీలో అక్రమాలు కొత్త విషయమేమీ కాదు. గతంలోనూ ఇక్కడ కొందరు రాజకీయ నాయకులపై ఇలాంటి కేసులు నమోదవడం గమనార్హం. అందుకే ప్రస్తుతం వెలుగుచూస్తోన్న దొంగపాస్‌పోర్టుల వ్యవహారంలోనూ పోలీసులు ఏమైనా రాజకీయ లింకులున్నాయా అని ఆరా తీస్తున్నట్లు సమాచారం. 1993 ముంబై బాంబు పేలుళ్ల కేసులో దోషిగా తేలిన అబూసలేం పాస్‌పోర్ట్ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి జారీ అయిన విషయం తెలిసిందే. అప్పట్లో ఆ వ్యవహారం అంతర్జాతీయంగా కలకలం రేపింది. నకిలీ పత్రాలు సమర్పించి కర్నూలు జిల్లా నుంచి దొంగపాస్‌పోర్టు సంపాదించిన కేసులో అబూసలేంకు న్యాయస్థానం ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఇక బోధన్ కేసు విషయానికి వస్తే సగానికి పైగా నిందితులు విదేశీయులు. వీరంతా దేశంలోకి అక్రమంగా ప్రవేశించారు. కేసులో ఎస్బీ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విచారణ చేసే సమయంలో కనీస నిబంధనలు పాటించకుండా.. పూర్తిగా దరఖాస్తుదారుల పక్షం వహించడం చూసి దర్యాప్తు అధికారులే విస్తుపోతున్నారు. ఎనిమిది పాస్‌పోర్టులు ఏకంగా ప్రార్థనామందిరం చిరునామాతో ఉండటం చూసి దర్యాప్తు అధికారులు విస్మయం చెందినట్లు తెలిసింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. పోలీసులు పట్టుకున్న బంగ్లాదేశీయుల్లో కొందరికి భారత్‌లో నేరచరిత్ర ఉంది. సాధారణంగా ఎస్బీ పోలీసులు పాస్‌పోర్టు విచారణ సమయంలో దరఖాస్తుదారుల వేలిముద్రలు తీసుకుంటారు. వాటిని 'పాపిలాన్' అనే అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌లో పోల్చి చూస్తారు. దేశవ్యాప్తంగా ఏమూలన నేరచరిత్ర ఉన్నా.. ఈ సాఫ్ట్‌వేర్‌లో కేవలం 10 సెకండ్లలో తెలిసిపోతుంది. అలాంటిది విదేశీయులు, పైగా పాత నేరస్థులు అని తెలిసినా... ఈ విషయాన్ని దాచిపెట్టి పాస్‌పోర్టులు పొందేందుకు సహకరించే సాహసం చేశారంటే.. తెరవెనక రాజకీయశక్తుల ఒత్తిడి తప్పక ఉండి ఉంటుందన్న అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి.

దమ్ముంటే ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీనూ చర్చిద్దాం

-బిజెపి నాయకులకు సవాల్ విసిరిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని బీజేపీ నాయకులకు దమ్ముంటే రాష్ట్రానికి ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని నిలదీయాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. సోమవారం కూకట్‌పల్లిలో నిర్వహించిన హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రైవేటుపరం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. గడిచిన ఆరేండ్లలో ప్రభుత్వం కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిందన్నారు. అండర్ బ్రిడ్జిల్ను ÷÷-లఓల్గ÷వర్లు నిర్మించామని, రూ.200 కోట్లతో తాగునీటి సమస్య తీర్చామని గుర్తుచేశారు. నిరంతర విద్యుత్ సరఫరాతో మూడు షిఫ్టుల్లో పరిశ్రమలు నడుస్తున్నాయని, పక్కనే ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కరెంటు కోతలు, తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. అవాకులు చవాకులు పేలే బీజేపీ నాయకులు దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ లెక్కన ఆరేండ్లలో 12 కోట్ల ఉద్యోగాలు భర్తీచేయాలి.. ఎక్కడ చేశారని నిలదీశారు. కార్యకర్తలకు టీఆర్ఎస్ నిరంతరం అండగా ఉంటుందని అన్నారు.

తమిళనాడులో విస్తరిస్తున్న కరోనా లాక్‌డౌన్ 31 వరకు పొడిగింపు

చెన్నై,మార్చి1(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కరోనా మళ్లీ విజృంభిస్తుండటంతో తమిళనాడులో లాక్‌డౌన్‌ను ఈ నెల 31 వరకు పొడిగించారు. ఆదివారం రాత్రి తమిళనాడు వైద్య ఆరోగ్యశాఖ ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. కరోనా మహమ్మారి విస్తృతిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అందరూ మాస్కులు ధరించేలా, సామాజిక దూరం, శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల అధికార యంత్రాంగాలకు తన ఆదేశాల్లో సూచనలు చేసింది. కాగా, గత 24 గంటల్లో తమిళనాడులో 486 మంది కరోనా వైరస్ బారినపడగా, ఐదుగురు మృతిచెందారని తమిళనాడు వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది.

వ్యాక్సిన్‌తోనే మహమ్మారికి అడ్డుకట్ట : ఎయిమ్స్ చీఫ్

న్యూఢిల్లీ, మార్చి 1: కరోనా మహమ్మారి నుంచి వ్యాక్సిన్‌తోనే బయటపడతామని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) చీఫ్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా పేర్కొన్నారు. 60 ఏండ్లు పైబడిన వారితో పాటు 45 ఏండ్ల పైబడి పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వ్యాక్సినేషన్ తదుపరి దశ ప్రారంభమైన నేపథ్యంలో కొవిడ్-19 వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యాక్సిన్ తీసుకుని మనవంతు వచ్చేసరికి మనం కూడా వ్యాక్సినేషన్ ప్రక్రియలో పాల్గొనాలనే సంకేతాలను పంపారని అన్నారు. వ్యాక్సిన్ పట్ల విముఖత వైఖరిని తొలగించడంలో మనం చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని చెప్పారు. తాజా వ్యాక్సినేషన్‌లో అర్హులైన వారంతా విధిగా వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

వ్యాక్సిన్‌తోనే మహమ్మారి నుంచి బయటపడతామని గులేరియా స్పష్టం చేశారు. దేశీ వ్యాక్సిన్ కొవాక్జిన్‌ను ప్రధాని మోదీ తీసుకోవడం కీలక మార్పు దిశగా ప్రజలను కదిలిస్తుందని ఇతరులూ వ్యాక్సిన్ పట్ల విముఖతను వీడి వ్యాక్సినేషన్ ప్రక్రియలో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశీయంగా రూపొందిన కొవాక్జిన్‌తో పాటు పుణేలో అభివృద్ధి చేసిన ఆక్స్‌ఫర్డ్-అస్ట్రాజెనెకా భాగస్వామ్యంతో చేపట్టిన కొవిషీల్డ్ వ్యాక్సిన్లు రెండూ సమర్థవంతమైనవే కాకుండా భద్రతను కలిగి

మహిళల రక్షణకు డ్రోన్ టెక్నాలజీ

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): దేశంలోనే నెంబర్‌వన్ పోలీసుగా పేరొందిన తెలంగాణ పోలీసులు క్నాలజీ వినియోగంలో విప్లవాత్మకమైన చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో మహిళల రక్షణకు డ్రోన్ కెమెరాలను పోలీసులు సిద్ధం చేశారు.

మంత్రి కేటీఆర్ సూచనల మేరకు పోలీసు యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కమాండ్ కంట్రోల్ ప్రారంభ సందర్భంగా ఐ డ్రోన్ కెమెరా, 100 నెంబర్ సర్వీస్‌ను మొదలు పెడదామని డీజీపీని కేటీఆర్ కోరారు. మహిళలకు రక్షణ కోసం టెక్నాలజీని వాడుకోవాలని

కేటీఆర్ తెలిపారు. అందరి ఫోన్లలో కామన్‌గా ఉండే బటన్ నొక్కగానే దగ్గరలో ఉన్నపోలీస్ స్టేషన్ నుంచి కెమెరాతో ఉన్న డ్రోన్ ఘటన స్థలానికి వెళుతుందని అని ఓ సందర్భంలో కేటీఆర్ తెలిపారు.

మేడారంలో భక్తులను వెనక్కి పంపుతున్న అధికారులు

ములుగు,మార్చి1(ఆర్ఎన్ఎ): ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని సోమవారం నుంచి 21 రోజుల పాటు మూసివేసారు. దీంతో భక్తులను వెనక్కి పంపుతున్నారు. అక్కడికి రాకుండా కట్టుదిట్టం చేశారు. భక్తుఉల ఎవరు కూడా రావద్దని, జాతర ముగిసిందని అన్నారు. ఆదివారం ఇక్కడి ఎండోమెంట్ కార్యాలయంలో ఆలయ ఈఓ రాజేంద్రం, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మీడియా సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. మేడారం మినీ జాతరలో విధులు నిర్వహించిన ఇద్దరు ఎండోమెంట్ ద్యోగులకు కరోనా పాజిటివ్ రావడంతో విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కరోనా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 21 రోజుల పాటు అమ్మవార్ల దర్శనం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. కరోనా దృష్ట్యా భక్తులు మేడారానికి రావొద్దని కోరారు. బుధవారం తిరుగువారం పండుగ, పూజా కార్యక్రమాలను సమ్మక్క? సారలమ్మ పూజారులు అంతర్గతంగా నిర్వహించుకుంటారన్నారు. కాగా, ఆదివారం భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవార్లకు మొక్కు లు చెల్లించుకున్నారు.

చరిత్రలో నేటినిజం

చతికిల పడుతున్న విపక్షాలు !

నేటినిజం
మంగళవారం 2-3-2021

ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగంగా ప్రైవేటీకరణ గురించి ప్రకటన చేసినా ఎందుకనో విపక్షాలు పెద్దగా స్పందించ లేదు. ప్రభుత్వం వ్యాపారం చేయదని, ప్రభుత్వరంగ సంస్థలను మోయదని ప్రధాని మోడీ ప్రకటించినా ఏ ఒక్క నాయకుడు కూడా దానిని వ్యతిరేకించలేదు. అలా ఎలా చేస్తారని అనలేదు. ప్రధాని ప్రకటనను వ్యతిరేకిస్తారని అంటా భావించారు. యుద్ధం చేస్తారని అనుకున్నారు. కానీ దేశంలో విపక్షాలు చేవచచ్చి తమ స్వలాభం కోసం ఎన్నికల్లో లబ్ది పొందడమే లక్ష్యంగా చూస్తున్నాయి. కనీసం ఒక్క సిఎం కూడా స్పందించలేదు. తెలుగు రాష్ట్రాల సిఎంలు జగన్, కెసిఆర్‌లు కూడా అదేకోవలో ఉన్నారు. విశాఖ ఉక్కును కూడా చుట్టి అవతపడేస్తామన్న రీతిలో ప్రయత్నాలు సాగుతున్నా వ్యతిరేకించే చర్యలు కానరావడం లేదు. కనీసం గట్టిగా మాట్లాడి మోడీకి సమాధానం ఇవ్వడం లేదు. ఇలా చేయడం వెనక ఆయా పార్టీలకు భయం ఉందా లేక...మరేదైనా మతలబు ఉందా అన్నది తెలియడం లేదు.

ప్రధాని మోడీ తానే చేసేదంతా దేశం కోసమే అని చెబుతున్న వేళ ..ఆయా పార్టీలు మౌనంగా ఉండడం మంచిదా కాదా అన్నది ఆలోచన చేయాలి. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఈ సమస్యలను ప్రస్తావించాలి. ప్రైవేటీకరణ, ప్రభుత్వ సంస్థల అమ్మకం పసరైనదేనా అన్న చర్చ చేయాలి. ప్రజలముందు చర్చకు పెట్టాలి. భావోద్వేగంతో మాట్లాడం ప్రధాని మోడీకి అత్యంత సహజమైన విద్య. ఆయన భావోద్వేగాలతో ప్రకటనలు చేస్తారు. ప్రజలను, ప్రతిపక్షాలను సెంటిమెంట్‌తో కొడతారు. భావోద్వేగంతో మాట్లాడారు. తాను జీవితంలో ఎంత కష్టపడి పైకి వచ్చానని, ఓ చాయ్‌వాలానని అంటారు. పార్టీ కార్యకర్త నుంచి ప్రధానమంత్రి వరకూ రావడానికి మధ్య ఎన్ని ముళ్ల దారుల్ని అధిగమించానో చెబుతారు. తనకు వెనకాముందూ ఎవరూ లేరని అంటారి. అలాగని ప్రజలకు ఉపయోగ పేడ పనులకన్నా...కార్పోరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే పనులే చేస్తారు. సాగు చట్టాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం నమ్మకూడదని, గతంలో కూడా వాజపేయి హయాంలో ఇలాంటి ప్రచారం చేశారని పదేపదే చెప్పడం ద్వారా రైతుల ఆందోళనలో అర్థం లేదని వాదిస్తూ వచ్చారు. ప్రధానమంత్రి ఉపన్యాసాలు తరుచూ వినే వారందరికీ ఆయన భావోద్వేగాలు తెలుస్తాయి. ఆయన ఎప్పుడు ఎలా ఎవరిని బుట్టలో వేయాలో అలా వేస్తారు. కాంగ్రెస్ నేతలను సైతం బుట్టలో వేసుకోగలరు. గులాంనబీ ఆజాద్ లా÷-టి వారిని కూడా కంటతడిపెట్టించేలా మాట్లాడారు. దీనికి తోడు విపక్షం బలహీనంగా ఉండడం మోడీకి కలసి వస్తోంది. ప్రధానమంత్రి ఎక్కడ స్వరం తగ్గించాలో.. ఎక్కడ పెంచాలో తెలుసు. అలాగే ఏ అంశంపై ఎక్కడ ఆవేశంగామాట్లాడాలో కూడా తెలుసు. భారతీ యుల, ప్రతిపక్షాల వీక్‌నెస్ బాగా ఎరిగి మాట్లాడుతారు. అందుకే ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతానని అంటున్నా ఏ ఒక్కరూ వ్యతిరేకించి రోడ్డెక్కలేదు. పార్టీలో ఓ కార్యకర్తగా కలిసిపోయి చాలా ఆత్మీయంగా మాట్లాడుతారు. వ్యవసాయ, కార్మిక సంస్కరణలను ప్రవేశపెట్టినందుకు, అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు కరోనాను కట్టుదిట్టంగా ఎదుర్కొన్నందుకు ప్రపంచమంతా హర్షజస్తుందని చాటుతారు. ఇలా మోడీ మాయలో పడ్డారా లేక...తమ లొసుగులు ఎక్కడ బయటపడతాయా అన్నది తెలియదుగానీ ప్రస్తుతం దేశంలో రగులుతున్న అంశాలపై ఎవరూ మాట్లాడడంలేదు. ఇక సొంపార్టీ బిజెపిలో అయితే గతంలో ఎప్పుడూ లేనంత నిశ్శబ్దం అవరించింది. ఎవరు కూడా మోడీకి వ్యతిరేకంగా మాట్లాడే సాహసం చేయరు. అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ ఇలా అందరూ ఎదరించగలిగిన శక్తి లేదు. అంతెందుకు ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా మాట్లాడడం లేదు. పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా వందన సమర్పణకు తప్ప ఎందుకూ పనికి రావడం లేదు. ప్రధానమంత్రి తన ప్రసంగంలో పార్టీ కార్యకర్తలే నిత్యం జనంలో ఉంటారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించి ప్రజలేమనుకుంటున్నారో వారికే ముందుగా తెలుస్తుందని అంటుంటారు. అలాగని జనం ఏమనుకుం టున్నారో ఆయన ఆఫీసు బేరర్ల ద్వారా అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించరు. మూడు నెలలకు పైగా రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేస్తున్నా బిజెపి పదాధికారుల సమావేశంలో ఎవరూ మాట్లాడలేదు. అసలు గత ఏడాది సాగు చట్టాలపై ఆర్డినెన్స్‌లను ప్రవేశపెట్టినప్పుడు పార్టీలో అంతర్గతంగా ఎందుకనో చర్చించ లేదు. కార్మిక చట్టాల గురించి సందేహాలు ప్రకటించడంలేదు. నిత్యావసర వస్తువులు, పెట్రోలు ధరలు ఆకాశానికి అంటినా ఎవరూ చర్చించే ప్రయత్నం చేయడంలేదు. ప్రభుత్వ ఆర్థిక విధానాలగురించి కానీ, బ్యాంకులు, ప్రభుత్వ రంగసంస్థలను తెగనమ్మేందుకు చేస్తున్న ప్రయత్నాల గురించి కానీ అడిగే ధైర్యం చూపడంలేదు. ఈ దేశం భవిష్యత్‌ను మార్చే కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రధానమంత్రి రోజంతా తమ మధ్య ఉన్నా తమ మనసుల్లో రేగుతున్న సందేహాలను తీర్చుకునే ప్రయత్నం ఎవరూ చేయడంలేదు. ఇటు బిజెపిలో ఎవరూ చర్చించకుండా..అటు విపక్షాలు మాట్లాడకుండా ఉండడం కారణంగా ప్రధాని మోడీకి కాలం కలసి వస్తోంది. అందుకే అనుకున్న పనిని మెల్లగా పూర్తి చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట్లాడినా ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. కమ్యూనిస్టులు కరపత్రాలకు కూడా పనికి రాకుండా పోయారు.

బిజెపిలో ప్రస్తుతం ఉన్న నేతలంతా తమ రాజకీయ భవిష్యత్‌ను చూసుకుంటారే తప్ప మోదీ, అమిత్ షా నిర్ణయాలను ప్రశ్నించి, లేదా కనీసం చర్చించి వివాదాస్పదం కావాలని కోరుకోవడం లేదు. మోదీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచీ ఇలాంటి కొత్త నేతలను, కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారు. వారికి పార్టీలో కీలక పదవులను కల్పిస్తున్నారు. పార్లమెంట్‌లో ఇతర పార్టీలకు చెందిన నేతలకు గాలం వేసి తమవైపునకు తిప్పుకుంటున్నారు. అందుకే నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్న తరుణంలో మోడీ మాత్రమే ధీమాగా ఉన్నారు. కరోనా బాధతలో ప్రజలు కూడా బతుకుదెరువు వేటలో ఉన్నారు. కాంగ్రెస్ గతంలో అవలంబించిన సంస్కృతికీ, బిజెపిలో ప్రస్తుత సంస్కృతికీ పెద్ద తేడా కనిపించడంలేదు. మోదీ అనే వ్యక్తే ఒక తిరుగులేని శక్తిగా అవతరించడానికి అంతా ఎవరికి వారు కారణమయ్యారనే అనాలి. అందుకే ఏ పని చేపట్టినా ఎవరు కూడా వ్యతిరేకించడం లేదు.

బ్రహ్మహత్యను కడిగేద్దామనుకుంటున్నారా?

పివి తనయకు టిక్కెట్ ఇచ్చి బ్రాహ్మణులను శాంతింప చేస్తారా

లాయర్ దంపతుల హత్యకు మూల్యం తప్పదన్న రాములమ్మ

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్‌పై బీజేపీ నేయకురాలు విజయశాంతి మరోసారి ఫైర్ అయ్యారు. పీవీ కుమార్తెకు టికెట్ ఇవ్వడంపై విజయశాంతి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

బ్రాహ్మణ ఓటర్ల కోసం పీవీ కుమార్తెకు టికెట్ ఇచ్చారని కేసీఆర్ పై ఆరోపణలు చేశారు. కరీంనగర్ జిల్లా బ్రాహ్మణ హత్యల పాపాన్ని కౌన్సిల్ బీ ఫారంతో కడిగేసుకుందామన్న కుట్ర చెల్లుతుందా?... 'వామనరావు దంపతులపై బ్రహ్మ హత్యా పాతకానికి పాల్పడి... వాణీ దేవికి ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే ప్రాయశ్చిత్తం అవుతుందా?'.... అని ప్రశ్నించారు.

కేసీఆర్ చర్యలను ఆవేదనతో రగిలిపోతున్న బ్రాహ్మణులు అంతర్గత సమావేశాలలో ఆత్మసాక్షిగా ప్రశ్నించుకుంటున్నట్లు సర్వత్రా వినిపిస్తోంది. మంథనిలో చేసిన పాపానికి మల్కాజిగిరితో పాటు మూడు ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణ ఓటర్లతో ప్రక్షాళన చేసుకోవాలని సీఎం దొరగారు చేస్తున్న కపట ప్రయత్నాలను అర్థం చేసుకోలేని అమాయక స్థితిలో బ్రాహ్మణ సామాజిక వర్గం లేదన్నారు. బ్రాహ్మణ ఓటర్లను ఆకట్టుకునేందుకు పీవీ గారి బిడ్డ వాణీదేవిని బరిలోకి దించిన కేసీఆర్ గారు... వామనరావు దంపతుల హత్యకు కారకులైనవారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో... చెబితే తప్ప, ఓట్లు అడిగే నైతిక హక్కు ఉండదన్న స్పష్టమైన వైఖరితో బ్రాహ్మణ సమాజం ఉన్నట్లు కనిపిస్తోంది.

పీవీ గారి కుమార్తెకు టెకెట్ కేటాయించానని ప్రచారం చేసుకుంటున్న గులాబీ బాస్... బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రామచందర్ రావుగారికి పడే బ్రాహ్మణ ఓట్లను చీల్చడానికి కుట్ర చేస్తున్నరనేది వాస్తవమన్నది మొత్తం తెలంగాణ సమాజం అభిప్రాయమని అంటూ విజయశాంతి మండిపడ్డారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా గెలుపునకు కృషి చేయాలి

జనగామ,మార్చి1(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చుతానని పంచాయితీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటూనే.. ఉమ్మడి వరంగల్ జిల్లాను అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేయాలన్నారు. పట్టభద్ర ఓటర్లను గుర్తించి ముందుకు ఆగాలన్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల ద్వారా వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు.

ఇదిలావుంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పట్టభద్రులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ నేతలు ఇప్పుడు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖల్లో లక్షా 35 వేల పోస్టులు భర్తీ చేసిందని రాజయ్య చెప్పారు. వాస్తవాలు తెలిసినా విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్దిపొందేందుకు యత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని, భారీ మెజార్టీ కోసమే తాము కృషి చేస్తున్నామన్నారు. టీఆర్ఎస్ పాలనలో రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 11 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, 50 మంది పట్టభద్రులకు పార్టీ నుంచి ఒక ఇన్‌చార్జిని నియమించినందున అందుకనుగణంగా కార్యాచరణతో ముందుకెళ్లాలని కోరారు. అభివృద్ధి పనులు వివరిం చి పట్టభద్రులను కలువాలని ఆయన సూచించారు.

కేసీఆర్ పై విశ్వాసంతోనే గులాబీ జెండాకు ప్రజల మద్దతు

-కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో 60 వేల సభ్యత్వాలు సేకరణ

-టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్

రాజన్న సిరిసిల్ల, మార్చి 1: (నేటినిజం ప్రతినిధి):సీఎం కేసీఆర్ పై ఉన్న విశ్వసనీయత, నమ్మకమే గులాబీ జెండాకు ప్రజలు మద్దతు పలుకుతున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అంచనాకు మించి 60 వేల సభ్యత్వాలు పూర్తయ్యాయని, కరీంనగర్ అభివృద్ధి సారథి మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుల సారథ్యంలో యజ్ఞంలా సభ్యత్వ నమోదు జరిగిందన్నారు. ఇంటింటికి టిఆర్ఎస్, ప్రతి మనిషి మదిలో కేసీఆర్, గడప గడపకు గులాబీ జెండాను చేరవేయడమే లక్ష్యం గా సభ్యత్వాల సేకరణ జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాకర్షక అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు టిఆర్ఎస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ఇందుకు గంగాధర మండలం ఇస్తారి పల్లి వాసులు ఊరు ఊరంతా చేరడం ఉదహరించ దగ్గ విషయమన్నారు. ఆరేండ్ల కింద తెలంగాణలో నీళ్లకు, కరెంటుకు కటకటగా, రైతుబంధు, భీమా లేకుండా, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి కన్పించలేదని, మిషన్ కాకతీయ, భగీరథ లేదని, ఆసరాగా పింఛన్ల పెంపు జరగలేదన్నారు. నిత్యం కరువు దుర్భిక్షం తో కొట్టు మిట్టాడుతూ ఎడారిగా మారిన తెలంగాణ నేడు కేసీఆర్ పుణ్యమాని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకొని ఎటు చూసినా పచ్చని పంటలతో కళకళ లాడుతూ, ధాన్యపు రాశులతో నిండి రైతుల మోములో ఆనందం ఉపడుతోందన్నారు. తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కంటికి కన్పించవన్నారు. అందుకే సీఎం కేసీఆర్ లాంటి సెక్యులర్ భావాలు గల నేత దేశానికి ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో మీర్ శౌకత్ అలీ, నవాజ్ హుస్సేన్, ఇమ్రాన్, మహబూబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో వేడెక్కిన ఎమ్మెల్సీ ఎన్నికలు

దూకుడుగా ప్రచారం చేస్తున్న పార్టీల నేతలు

అధికార పార్టీ వ్యూహాత్మకంగా ప్రచారం

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా తెలంగాణలో రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. పెద్ద ఎత్తున అభ్యర్థులు బరలిలో ఉన్నారు. ప్రచారంతోపాటు రాజకీయ విమర్శలపై ఫోకస్ పెట్టాయి. ఈ విషయంలో అధికారపార్టీ టీఆర్ఎస్ ఉద్యోగ నియామకాల పై ప్రకటన చేసి చర్చకు పెట్టింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ గట్టి ధీమాతో ఉన్నారు. అందుకే విపక్షాలను లక్ష్యంగా చేసుకుని మాటల తూటాలు పేల్చుతోంది. దుబ్బాక, గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ దూకుడుగా వెళ్లడంతో ఈ ఎన్నికల్లో గులాబీ దళం చాలా వ్యూహాత్మకంగా వెళుతోంది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి నుంచి సురభి వాణీదేవిని నిలబెఉట్టడంతోనే విషయం అర్థం అయ్యింది. ఇది బీజేపీ సిట్టింగ్ స్థానం. ఇక్కడ కమలానికి చెక్‌పెట్టి గులాబీ జెండా ఎగరేయాలన్నది అధికారపార్టీ ఆలోచన. ఎమ్మెల్సీగా ఉన్న రామచంద్రరావుతోపాటు... కేంద్రం తెలంగాణకు ఏం చేయలేదని విమర్శిస్తోంది. 15 లక్షల నగదు.. ఉద్యోగాల భర్తీ ఏమైందని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పనిలోపనిగా ఉద్యోగాల భర్తీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టిన గులాబీ దళం బిజెపికి సవాల్ విసురుతోంది. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు. ఈ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్నది టీఆర్ఎస్ ఆలోచన. ఇక్కడ విమర్శలకంటే రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారంలో వెల్లడిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందీ వివరిస్తున్నారు. అలాగే బీజేపీని లక్ష్యంగా చేసుకుని వేడి పెంచుతున్నారు. విభజన చట్టంలో ప్రస్తావించిన హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.రాబోయే నాగార్జునసాగర్ ఉపఎన్నికను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్‌నూ వదలడం లేదు టీఆర్ఎస్. ఒక చోట మాజీ మంత్రి చిన్నారెడ్డి, మరోస్థానంలో మాజీ ఎమ్మెల్సీ రాములనాయక్ కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో ఉండటంతో అందుకు తగ్గట్టుగానే ఎన్నికల రణతంత్రం రచిస్తోంది. నల్లగొండ-ఖమ్మం- వరంగల్ నియోజక వర్గంలో ఉద్యమకారులు సైతం పెద్దసంఖ్యలో బరిలో ఉన్నారు. ప్రశ్నించే గొంతుకలమంటూ ప్రచారం చేస్తున్నారు. వీరందరికీ ఒకటే సమాధానంగా అభివృద్ధి మంత్రాన్ని ఫ్లలె వేస్తున్నారు టీఆర్ఎస్ నేతలు. తెలంగాణలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈదఫా ఎక్కువమంది పోటీ చేస్తున్నారు. ప్రి ఫరెన్షియల్ ఓట్లు కీలకంగా మారబోతున్నాయి. ఒకటి, రెండు అంకెలతోనే జాతకాలు మారిపోతాయి. సాధారణ ఎన్నికలకు భిన్నంగా జరుగుతాయి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు. ఇవి పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఎన్నికలు. తమకు నచ్చిన అభ్యర్థికి ఒకటి లేదా రెండు ఇలా అంకెలు వేస్తారు. వీటినే ప్రాధాన్య ఓట్లు అంటారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అందుకే ప్రిఫరెన్షియల్ ఓట్లను అంచనా వేయలేని పరిస్థితి. పోలైన ఓట్లలో ఎన్ని చెల్లుబాటు అవుతాయో గుర్తిస్తారు. అలా చెల్లుబాటైన ఓట్లలో మొదటి ప్రాధాన్య ఓట్లు సగానికంటే ఒకటి ఎక్కువ వస్తే విజేతగా ప్రకటిస్తారు. అలా రాకపోతే ద్వితీయ ప్రాధాన్య ఓట్లను కౌంట్ చేస్తారు. అక్కడా ఫలితం తేలకపోతే మూడో ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తారు. అయినా కొలిక్కి రాకపోతే నాలుగో ప్రాధాన్య ఓట్లను పరిగణనలోకి తీసుకుంటారు. ఆ లెక్కల చిట్టా తేలిన తర్వాతే విజేతను ప్రకటిస్తారు. ఈ దఫా ప్రధాన పార్టీ అభ్యర్థులు.. ఇండిపెండెంట్లు ఉత్సాహంగా నామినేషన్లు వేశారు కానీ.. ప్రాధాన్య ఓట్లను తలచుకుని టెన్షన్ పడుతున్నారు. . బ్యాలెట్‌లో ఒకటి, రెండు అంకెలు జాతకాలను మార్చే ప్రమాదం ఉండటంతో ఆందోళనలో ఉన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్య ఓట్లు వేసేవారు ద్వితీయ ప్రాధాన్యం ఎవరికి ఇస్తారన్నది కీలకం. అందుకే ఎవరికి వారుగా ఎక్కువ మొదటి ప్రాధాన్య ఓట్లు తమకే పడేలా ప్రచారం చేసుకుంటున్నారు.

రాబోయేది సంకీర్ణ యుగమే

కేంద్రంలో టిఆర్ఎస్ కీలక భూమిక

ఎమ్మెల్సీ నాదాసు లక్ష్మణ్ రావు

కరీంనగర్,మార్చి1(ఆర్ఎన్ఎ): కేంద్రంలో రాబోయేది సంకీర్ణ యుగమేనని అందులో టీఆర్ఎస్ పాత్ర గొప్పగా ఉండబోతుందని ఆ పార్టీ ఎమ్మెల్సీ నారదాసు అక్ష్మణ్ రావు అన్నారు. ఫెడరల్ ఫ్రంట్ నేతగా కెసిఆర్ కీలకపాత్ర పోషించడం ఖాయమని అన్నారు. కేంద్రంలో రానున్నది సంకీర్ణ ప్రభుత్వమేనన్నారు. టిఆర్ఎస్ దేశంలో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంకీర్ణ ప్రభుత్వాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్‌కు కేంద్రంలో మెజార్టీ లేదన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ ఢిల్లీలో చక్రం తిప్పబోతున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను సాధించాలంటే ఢిల్లీలో మన బలం చూపించాలనీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటితేనే మన బలం తెలిసి చక్రం తిప్పగలుగుతామనీ, రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు గెలవాలన్నది రాజ్యాధికారం కోసమో, పదవుల కోసమో కాదని, రాష్ట్ర అభ్యున్నతి కోసం ఈ విజయం అవసరమని చెప్పారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులకు అనుమతుల కోసం అనేక సార్లు కేంద్ర మంత్రులు, అధికారులను కలిశామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా రాలేదని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ టీఆర్ఎస్‌ను గెలిపించుకొని పార్టీని మరింత బలోపేతం చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి

పాలమూరు ప్రచారంలో మంత్రి కిషన్ రెడ్డి

మహబూబ్‌నగర్,మార్చి1(ఆర్ఎన్ఎ): పట్టభద్రుల ఎన్నికలల్లో బిజెపి అభ్యర్థి రామచంద్రారవును మరోమారు గెలిపించి అధికార టిఆర్ఎస్ ఆగడాలకు చెక్ పెట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి నుంచే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన తాను ఇక్కడి ఎన్నికల ప్రచారానికి వచ్చానని అన్నారు. ఎన్నికలను భ్రష్టుపట్టించడానికి.. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో ఆయన పర్యటించారు. పర్యటన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చట్టసభలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, సీఎం కేసీఆర్ కు అభద్రతాభావం పెరిగిందని విమర్శించారు. హైదరాబాద్?లో గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్?, బీజేపీకి కేవలం ఎనిమిది వేల ఓట్లు మాత్రమే తేడా అన్నారు. కానీ ఇప్పుడు జరిగే ఎన్నికలు మేధావుల ఎన్నికలని..ఇలాంటి ఎన్నికల్లో ఎప్పుడూ మేధావుల ఆశీస్సులతో బీజేపీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. దేశం కోసం బిజెపిని గెలిపించాలన్నారు.

లక్ష్మక్కపల్లె దేవస్థానంలో మంత్రి ఎర్రబెల్లి పూజలు

జనగామ,మార్చి1(ఆర్ఎన్ఎ): జిల్లాలోని కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లెలోని సీతారామ ఆంజనేయ దేవస్థానంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. మంత్రికి పూర్ణ కుంభంతో ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరు కావడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.

భక్తి, ముక్తికి మార్గమన్నారు. దైవ సన్నిధి, భక్తి మంచి సమాజానికి దారి తీస్తుందన్నారు.

ఆ భూమి ప్రభుత్వానిదే అని తేల్చిన ఎమ్మార్వో

నెల్లూరు,మార్చి1(ఆర్ఎన్ఎ): జిల్లాలోని అధికార పార్టీ నేతల భూ కబ్జాలపై అధికార యంత్రాంగం స్పందించింది. కొత్తూరు నక్కా గోపాల్ నగర్‌లో అధికార పార్టీ నేతలు ఆక్రమించింది ప్రభుత్వ భూమేనని ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తేల్చి చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరులో ఉన్న నక్కా గోపాల్ నగర్‌లో ప్రభుత్వ భూమి ఉంది. అయితే కొంతమంది అధికార పార్టీ నేతలు ఆ భూమిని ఆక్రమించారు. రాత్రికి రాత్రే లే అవుట్ వేశారు. గ్రామస్థులు ఆందోళన చెంది ఏబీఎన్‌కు సమాచారం అందించారు. దీంతో భూ కబ్జాపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వార్తాకథనాలు ప్రసారం చేసింది. ఈ కథనాలపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. నక్కా గోపాల్ నగర్‌లో ఉన్న భూమి ప్రభుత్వ భూమేనని ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ స్పష్టం చేశారు. ఆ భూమిని గతంలో వ్యవసాయ అవసరాల కోసం గ్రామస్థులకు ఇచ్చారని ఆర్డీవో తెలిపారు.

చంద్రబాబు డ్రామాలను ప్రజలు గుర్తిస్తారు

-పంచాయితీ పరాభవంతో బాబు నాటకాలు: సజ్జల

అనంతపురం,మార్చి1(ఆర్ఎన్ఎ): అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చంద్రబాబు ప్రయత్నిస్తు న్నారని, టీడీపీకి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి నెలకొందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. రేణిగుంట వ్యవహారంలో డ్రామా తప్ప మరోటి కాదన్నారు. ప్రజల దృష్టిలో పడడానికే చంద్రబాబు యత్నాలని అన్నారు.

ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లోనూ సాధిస్తామని అన్నారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ కలసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని తెలిపారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో చంద్రబాబు డ్రామా సృష్టించారని సజ్జల ధ్వజమెత్తారు. టీడీపీ నేతలను బెదిరించాల్సిన అవసరం తమకు లేదని, చంద్రబాబు తన పార్టీ పరిస్థితిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

అభివృద్ధి పనులపై ఎన్నికల కోడ్

నల్లగొండ,మార్చి1(ఆర్ఎన్ఎ): వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఇసి అధికారులకు ఉత్తర్వులు జారీచేసిందని జిల్లా అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించేలా ఇంజినీరింగ్ శాఖలు ఎటువంటి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయొద్దని సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పలు సూచనలు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పక్రియ ప్రారంభమైందని 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పరిధిలో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా వివిధ అంశాలపై నోడల్ అధికారులను నియమిస్తున్నామని తెలిపారు. పర్యవేక్షక అధికారులు మండలంలో పోలింగ్, ఇతర ఎన్నికల అంశాలపై పర్యవేక్షణ చేయాలని, అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ మరమ్మతులు చేసి టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకం

ఆదిలాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో అమలు చేసి అభివృద్ధికి దోహదపడాలన్నారు.

జిల్లా కేంద్రంలోని యువజన శిక్షణ కేంద్రంలో ఇటీవల గ్రామ పంచాయతీల సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని తద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మాణం, ఉపాధిహామీ పథకం కింద ఇంకుడు గుంతల తవ్వకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని వాటిపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలన్నారు. గ్రామాల్లోని ట్రైసైకిళ్లను బాగు చేయించి ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే విధంగా చూడాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇప్పటికే నిధులు వచ్చాయని, నిర్మాణాలను వేగవంతం చేసి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకు అధికార యంత్రాంగం కేడా తమవంతు సహకారం అందిస్తుందని అన్నారు.

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

గుంటూరు,మార్చి1(ఆర్ఎన్ఎ): జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

గుంటూరు నగరపాలకసంస్థతో పాటు తెనాలి, చిలకలూరిపేట, రేపల్లె, మాచర్ల, సత్తెనపల్లి, వినుకొండ, పిడుగురాళ్లలో మునిసిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్ ఎస్ఈసీకి నివేదించారు. ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు.

ఎన్నికల కోడ్ అమలు చేయడానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను నియమించి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అర్బన్ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అల్లర్లకు పాల్పడే వారిని బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపడుతోన్నామన్నారు. ఓటర్ల జాబితా, స్లిప్పులను మూడు రోజులు ముందుగానే పంపిణీ చేయాలన్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

మున్సిపల్ ఎన్నికలపై నిమ్మగడ్డ అఖిలపక్షం

-ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని సూచన

విజయవాడ,మార్చి1(ఆర్ఎన్ఎ): ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలతో ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల నేతలతో నిమ్మగడ్డ భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికలపై అఖిలపక్ష నేతలతో ఎస్ఈసీ చర్చించారు. వైఎస్సార్ సీపీ నుంచి అధికార ప్రతినిధి నారాయణమూర్తి, పద్మజారెడ్డి.. టీడీపీ నుంచి వర్ల రామయ్య, సీపీఐ నుంచి విల్సన్.. కాంగ్రెస్ నుంచి మస్తాన్‌వలి, సీపీఎం నుంచి వైవీ రావు హాజరయ్యారు. రాజకీయ పార్టీల విజ్ఞప్తులను పరిశీలిస్తామని, ఎన్నికల నియమావళిని అన్ని పార్టీలు పాటించాలని ఎస్ఈసీ కోరారు. అఖిలపక్ష భేటీలో టీడీపీ నేత వర్ల రామయ్యను ఎస్ఈసీ బయటకు పంపివేశారు. సమావేశంలో అడుగడుగునా ఎస్ఈసీ మాటలకు అడ్డుపడటంపై నిమ్మగడ్డ అసహనం వ్యక్తం చేశారు. పలుమార్లు హెచ్చరించినా వర్ల రామయ్య పట్టించుకోలేకపోవడంతో విధిలేక ఆయనను సమావేశం నుంచి బయటకు పంపించారు. బయటకు వచ్చిన వర్ల రామయ్య.. గతంలో ఉన్నట్లు ఎస్ఈసీ లేరంటూ ఆరోపణలు చేశారు. ఎస్ఈసీతో భేటీ అనంతరం వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నారాయణమూర్తి మీడియాతో మాట్లాడుతూ, వాలంటీర్ల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించొద్దని ఎస్ఈసీకి సూచించామని పేర్కొన్నారు. వాలంటీర్ల మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేసుకోవద్దని సూచించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాలంటీర్లు వారధిగా పనిచేస్తున్నారని, పోలింగ్ సమయంలో వాలంటీర్ల ఫోన్లను డిపాజిట్ చేసుకుంటామనే రీతిలో ఎస్ఈసీ నిమ్మగడ్డ చెప్పారని తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులపై టీడీపీ చేస్తోన్న దాడులను కంట్రోల్ చేయాలని ఎస్ఈసీని కోరామని చెప్పారు. రేణిగుంట ఎయిర్‌పోర్టులో కోడ్ ఉల్లంఘించి ధర్నా చేస్తున్న చంద్రబాబుపై ఎస్ఈసీనే కేసు నమోదు చేయాలని కోరామని నారాయణ మూర్తి తెలిపారు.

టిఆర్ఎస్ నేతలు విద్యావ్యాపారవేత్తలు

-గెలిస్తే ఉస్మానియాను కూడా అమ్మేస్తారు: రేవంత్

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఉద్యోగాల భర్తీపై చర్చకు రాకుండా... ఓ విద్యావేత్తను తిట్టించాడని... దున్నపోతులను దాసోజు మీదకు ఉసిగొల్పాడని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి చిన్నారెడ్డి విద్యావేత్త, రాములు నాయక్ సామాజిక వేత్త అని... టీఆర్ఎస్ అభ్యర్థులు విద్యా, వ్యాపారవేత్తలని చురకలు అంటించారు. టీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ఉస్మానియా యూనివర్సిటీ కూడా కబ్జా చేస్తారని ఆరోపించారు. దుబ్బాక ఎన్నికల్లో హరీష్ కి సగం చీటీ చినిగిందని.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం చీటీ చింపడానికే బాధ్యతలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు ఈటల పని అయిపోయింది... ఎన్నికల తర్వాత హరీష్ పని అయిపోతుందని పేర్కొన్నారు. నియమాకలపై ఎవరు చర్చకు వచ్చినా.. మీడియా సమక్షంలో చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు రేవంత్ రెడ్డి. ఉద్యోగాలు ఇచ్చినప్పుడు... చెప్పుకోవడానికి రావడానికి ఏంటి ఇబ్బంది..? అని నిలదీశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఉద్యోగాల గురించి టీఆర్ఎస్ మాట్లాడుతుందని నిప్పులు చెరిగారు.

శివరాత్రికి ముస్తాబవుతున్న శైవాలయాలు

చిత్తూరు,మార్చి1(ఆర్ఎన్ఎ): మహాశివరాత్రి పురస్కరించుకుని చిత్తూరు జిల్లాలో ప్రధాన ఆలయాలు శివరాత్రి వేడుకలకు సిద్ధం అవుతున్నాయి. అలిపిరి కపిలేశ్వర స్వామి ఆలయంతో సహా శ్రీకాళహస్తిలో ఏటా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. కాణిపాకంలోనూ శివరాత్రి వేడుకలను సన్నాహాలు చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు ముక్కంటి క్షేత్రం ముస్తాబవు తోంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మార్చి 6నుంచి 19వ తేదీ వరకు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మో త్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలు సమీపిస్తుండటంతో ఆలయంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఆలయంలో ఇప్పటికే విద్యుత్ దీపాలంకరణ పూర్తయింది. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల సేవలకు వినియోగించే వాహనాలకు రంగులు వేయడం పూర్తయింది. ఆలయం లోపల, ప్రాంగణంలో రంగవళ్లులు వేస్తున్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు, ప్రత్యేక సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ధూర్జటి కళా ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు. భక్తకన్నప్ప ధ్వజారోహణం కోసం ఆ ఆలయాన్ని కూడా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

దొంగగా అనుమానించి దాడి

-రైతుల దాడిలో గాయపడ్డ వ్యక్తి మృతి

కర్నూలు,మార్చి1(ఆర్ఎన్ఎ): పొలాల్లో ఆరబోసిన ఉల్లి గడ్డలను అపహరించేందుకు వచ్చాడనే అనుమానంతో రైతులు ఓ వ్యక్తిపై తీవ్రంగా దాడి చేయడంతో మృతి చెందాడు. కోసిగి సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐ ధనుంజయ తెలిపిన వివరాల మేరకు.. ఆదోని మండలం కపటి నాగాలపురం గ్రామానికి చెందిన ధణాపురం నసరన్న(55) శనివారం సాయంత్రం కోసిగిలో జరిగిన సిద్ధరూఢ స్వామి జాతరకు వెళ్లాడు. రాత్రి కావడంతో ఆశ్రమంలోనే నిద్రపోయాడు. ఆదివారం తెల్లవారుజామున సజ్జలగుడ్డం గ్రామానికి వెళ్లే రోడ్డులో కాల్వలో సాన్నం చేసేందుకు అడ్డదారిలో పొలాల్లో వెళ్తుండగా.. ఆరబెట్టిన ఉల్లి పంటకు కాపలా ఉన్న రైతులు చీకటిలో అతడిని దొంగగా అనుమానించి చితక బాదారు. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకోవడంతో 108లో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, వ్యక్తి మృతికి కారణమైన రైతులు కిందిగేరి ఈరన్న, కపటి ఈరన్న, కోసిగయ్య, తాయన్నతో పాటు మరొకరిపై కేసు నమోదు చేశారు.

చిత్తూరులో చంద్రబాబుకు చేదు అనుభవం

రేణిగుంట ఎయిర్‌పోర్టులో బాబును అడ్డుకున్న పోలీసులు
అనుమతి లేదంటూ..బయటకు వెళ్లకుండా చేతికి నోటీసులు
విమానాశ్రయ లాంజ్‌లో బైఠాయించి నిరసన తెలిపిన బాబు
పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బాబు

తిరుపతి,మార్చి1(ఆర్ఎన్ఎ): చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ సిఎం, ఎపి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడును రేణిగుంట విమానాశ్రయంలోనే పోలీసులు అడ్డుకున్నారు. బాబు పర్యటనకు అనుమతి లేదని పోలీసులు తేల్చి చెప్పారు. కోవిడ్ నిబంధనలు, ఎన్నికల కమిషన్ ఆంక్షల నేపథ్యంలో బాబును పర్యటించకుండా అడ్డుకోవడంతో బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ఎయిర్‌పోర్టులోనే బైఠాయించారు. మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా నిరసనకు దిగారు. పోలీసుల తీరును తీవ్రంగా తప్పు పట్టారు. తాను 14 ఏళ్లు సిఎంగా పనిచేశానని, తనను అడ్డుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబును అడ్డుకోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం శ్రేణులు భగ్గుమన్నాయి. ఎక్కడికక్డ నిరసనలకు దిగారు. పార్టీ నేతలు ప్రభుత్వంపై మండిపడ్డారు. చంద్రబాబును అడ్డుకోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు అందరి దృష్టి రేణిగుంట ఎయిర్‌పోర్టుపై పడింది. రాష్ట్ర మాజీముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ఎయిర్‌పోర్టులో పోలీసులు అడ్డుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. చంద్రబాబుతో పాటు ఆయన పీఏ, వైద్య అధికారి ఇతరుల ఫోన్లను పోలీసులు బలవంతంగా లాక్కున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా వెళుతున్న తనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ... చంద్రబాబు ఎయిర్‌పోర్టు లాంజ్‌లోనే బైఠాయించారు. అకారణంగా తనను అడ్డుకోవడంపై జిల్లా కలెక్టర్, తిరుపతి, చిత్తూరు ఎస్పీలతో మాట్లాడటానికి వెళతానని చెప్పినా పోలీసులు ఆయనను బయటకు వెళ్లనివ్వలేదు. దీంతో తనకు అనుమతి ఇచ్చే వరకు విమానాశ్రయంలోనే తన నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరోవైపు రేణిగుంట ఎయిర్‌పోర్టులో చంద్రబాబును అడ్డుకోవడంపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. ఈ ఘటనను వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఆనాటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ఎపి సోడ్‌తో అటు వైసీపీ మద్దతుదారులు, ఇటు టీడీపీ మద్దతుదారులు కూడా పోల్చుతుండడం విశేషం. ఆనాడు అధికారంలో ఉన్న చంద్రబాబు.. తమ నేతను ఇలాగే అడ్డకున్నారు కదా అని వైసీపీ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. అప్పుడు ప్రతిపక్షనేతను అడ్డుకుంటే ప్రశ్నించని వాళు ఇప్పుడెలా మాట్లాడతున్నారని ప్రశ్నిస్తున్నారు. దీనికి టీడీపీ నుంచి అంతే స్థాయిలో కౌంటర్లు వస్తున్నాయి.

రేణిగుంట విమానాశ్రయంలో హై డ్రామా

ఎన్నికల కోడ్ దృష్ట్యా బాబు పర్యటనకు నిరాకరణ
ధర్నాలకు అనుమతి లేదన్న పోలీసులు

తిరుపతి,మార్చి1(ఆర్ఎన్ఎ): రేణిగుంట ఎయిర్‌పోర్టు వద్ద ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు హైడ్రామాకు తెరతీశారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి.. చిత్తూరు, తిరుపతిలో దీక్ష చేసేందుకు చంద్రబాబు సిద్ధమవ్వగా.. ఎన్నికల కోడ్ దృష్ట్యా దీక్షలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎన్నికల పక్రియకు విఘాతం కలుగుతుందని పోలీసులు వివరించారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా.. ఎస్ఈసీ ఆధీనంలో అధికారులు పనిచేస్తున్నారు. ఐదుగురికి మించి ప్రచారంలో పాల్గొన కూడదని నిన్ననే ఎన్ఈసీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును రేణిగుంట ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు తిరిగి పంపేందుకు పోలీసులు ప్రయత్నాలు చేసినా లాభం లేకుండ ఆపోయింది. మధ్యాహ్నం హైదరాబాద్ పంపేందుకు పోలీసులు టికెట్లు రిజర్వు చేశారు. మధ్యాహ్నం 3:10 గంటలకు స్పైస్‌జెట్‌లో పంపేందుకు పోలీసులు యత్నించారు. అయితే.. చంద్రబాబు ప్రయాణించాల్సిన విమానం పూర్తిగా నిండిపోయింది. దీంతో బాబు ప్రయాణంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు.. సొంత జిల్లాలో చంద్రబాబును పర్యటించకుండా అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమని.. ఎస్ఈసీ అనుమతితో చిత్తూరుకు వెళితే ఎయిర్‌పోర్టులోనే నిర్బంధిస్తారా..? అంటూ ప్రభుత్వం, పోలీసుల తీరుపై టీడీపీ నేతలు,అ వీరాభిమానులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ ఎయిర్‌పోర్టులోనే బాబు బైఠాయించారు. మంచినీళ్లు కూడా తాగడానికి నిరాకరించారు. మధ్యాహ్న భోజనం కూడా నిరాకరించారు. రేణిగుంట విమానాశ్రయంలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రెడ్డిగూడెంలో టీడీపీ నేతలు నిరసనకు దిగారు. మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల ఆందోళన నిర్వహించారు. చంద్రబాబును అడ్డుకోవడాన్ని టీడీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. రేణిగుంట ఎయిర్‌పోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబును పోలీసులు అడ్డుకోవడంపై ఆ పార్టీ కీలక నేతలు, కార్యకర్తలు, వీరాభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి జరిగిన ఈ మొత్తం వ్యవహారంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందించారు. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆయన.. నోటీస్ చూస్తే పోలీసులు బుర్ర పెట్టి పని చేస్తున్నారా..? లేదా..? అనేది అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు ఆటంకం కలుగతుందని పోలీసులు అడ్డుకుంటున్నారని అడ్డుకుంటున్నారా..? అని ఖాకీలపై అచ్చెన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతంలో ప్రజలు చాలా కోపంతో ఉన్నారు. ప్రజలు ఓటు ద్వారా సీఎం వైఎస్ జగన్, చితక కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. అభ్యర్థులను భయపెట్టి, యునానిమస్ చేసుకోవాలని కుట్ర వైసీపీ చేస్తుంది. ప్రతిపక్ష పార్టీగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది. ఎస్పీని కలెక్టర్‌ని కలవటానికి వెళితే ఇబ్బంది ఏంటి..?. విశాఖపట్నంలో ఒక బ్రోకర్ పాదయాత్ర చేసి అంబులెన్స్‌లకు అడ్డు పడినప్పుడు మీకు కనిపించలేదా..?. చంద్రబాబు ఎయిర్‌పోర్టు నుంచి బయటికి వెళ్లకుండా ఇబ్బందులను చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ అప్పుడు కుక్కలా తిరిగాడు.. అప్పుడు ఆ రోజు పోలీసులు సపోర్ట్ ఇచ్చాము. చంద్రబాబు పోలీసులు క్షమాపణ చెప్పి బందోబస్తు ఇచ్చి తీసుకెళ్లాలి. మొత్తం వ్యవస్థలన్నీ జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో నడుపుతున్నారు. మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు ప్రజలు తిరగబడవలసిన అవసరం ఉంది. స్వతంత్ర భారతదేశంలో మొదటి సారి, క్యాంపులు పెట్టే దుస్థితి తీసుకొచ్చారు. ఓటమి భయంతోనే జగన్ ఇదంతా చేస్తున్నారు' అని అచ్చెన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

టిడిపి గెలుపుతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

వైకాపా అరాచకాలను అడ్డుకోవాలి
చంద్రబాబును అడ్డుకోవడం దారుణం: కాల్వ

అనంతపురం,మార్చి1(ఆర్ఎన్ఎ): టీడీపీ పాలనలోనే పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు అన్నారు. టిడిపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమయ్యిందన్నారు. కానీ వైకాపా పాలనలో దోపిడీ, అధికార దుర్వినియోగం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లు తెరిపిస్తామన్నారు. ఇంటి పన్నులు తగ్గిస్తామన్నారు. చంద్రన్న బీమాను పునరుద్ధరిస్తామన్నారు. నిరుద్యోగులకు భృతి కల్పిస్తామన్నారు. తాగునీటి వనరులు అభివృద్ధి చేస్తామన్నారు. చిన్న రుణాలు, ఇంటి పన్నుల బకాయిలు మాఫీ చేస్తామన్నారు. ఆర్టీసీ చార్జీలు పెంచేశారన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుల జీవనం భారమైందన్నారు. ఇసుక సరిగ్గా దొరక్కపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు పస్తులుండే పరిస్థితులు దాపురించాయన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎన్నికలకో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ సత్తా చాటాలని అన్నారు. టీడీపీ పాలనలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలు అందించామన్నారు. వాటిని వైసీపీ పాలనలో రద్దు చేశారన్నారు.

పార్టీ శ్రేణులు టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే చిత్తూరు జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై కాల్వ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడికి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదా? అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టు చేసిన చిత్తూరు టీడీపీ నేతలను తక్షణమే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడు స్వేచ్ఛగా ప్రజల వద్దకు వెళ్లే హక్కులేదా అని నిలదీశారు. వేలాది మందితో కుల సంఘాల మీటింగులు, ర్యాలీలు, సభలు, పెట్టుకోడానికి అనుమతి ఇస్తున్న ప్రభుత్వం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీ మంత్రులు చేసిన అక్రమాలు బట్టబయలు అవుతాయన్న భయంతోనే అనుమతి ఇవ్వటం లేదని విమర్శించారు. చంద్రబాబు పర్యటన చూసి మండుటెండలో కూడా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు వణికిపోతున్నారన్నారు. ప్రజాక్షేత్రంలోనే తమ వైఫల్యాలు, అవినీతిని, గూండాగిరిని ప్రజలకు వివరిస్తామని...తమ పాలనపై ప్రజలు విసిగెత్తారు కాబట్టే ప్రజల తరపున నిలబడుతున్న నేతలను ఇళ్లలో నిర్బంధిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.

తిరుపతిలో నిరసనలకు చంద్రబాబకు అనుమతి లేదు

విషయాన్ని ముందే బాబుకు తెలియచేశాం
అయినా రావడంతోనే ఎయిర్‌పోర్టులో అడ్డుకున్నాం
తిరుపతి అర్బన్ ఎస్పీ అప్పలనాయుడు వెల్లడి

తిరుపతి,మార్చి1(ఆర్ఎన్ఎ): టీడీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తిరుపతిలో చేపట్టబోయే నిరసన ప్రదర్శనకు అనుమతి లేదని తిరుపతి అర్బన్ ఎస్పీ అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ విషయాన్ని చంద్రబాబుకు ముందే తెలియజేశామని అన్నారు. కానీ ఆయన వినకుండా ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారని, అందుకే అడ్డుకున్నామని స్పష్టం చేశారు. కాగా తిరుపతిలో చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు నాయుడు సోమవరాం హైదరాబాద్ నుంచి తిరుపతి ఎయిర్ పోర్టుకు చేరుకోగా.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో పోలీసులు ఆయనను అడ్డుకున్న విషయం తెలిసిందే. నిరసన తెలిపేందుకు అనుమతి లేదంటూ నోటీసులు అందజేశారు. అయినప్పటికీ వినని చంద్రబాబు.. లాంజ్‌లోని ఫ్లోర్‌పైనే బైటాయించి నానా హంగామా సృష్టించారు.

ఈ మేరకు ఎస్పీ అప్పలనాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబు నిరసన ప్రదర్శనకు అనుమతి లేదని చెప్పినా తిరుపతిలో బస్టాండ్ ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం ఎదుట ధర్నాకు పూనుకున్నారని తెలిపారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌కు సమీపంలో గాంధీ విగ్రహం ఉందని, వారు ఎంపిక చేసుకున్న స్థలం భక్తులతో నిండి ఉంటుందన్నారు. అక్కడ ధర్నా చేస్తే తిరుమలకు వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నదని చెప్పి టీడీపీ నేతలకు నోటీసులు కూడా ఇచ్చామన్నారు. జన సమీకరణ చేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అదే విధంగా ధర్నాలు, ర్యాలీలు ఎన్నికల నియమావళికి, కోవిడ్ నిబంధనలకు విరుద్ధమని చిత్తూరు ఎస్పీ సెంథిల్ కుమార్ తెలిపారు. అందుకే చంద్రబాబు నాయుడి ధర్నాకు అనుమతి ఇవ్వలేదన్నారు. 5 వేల మందితో ధర్నా చేస్తున్నట్లు నిన్న రాత్రి లెటర్ ఇచ్చారని, అనుమతి ఇవ్వమని అప్పుడే చెప్పామని పేర్కొన్నారు. చిత్తూరు నడిబొడ్డులో ధర్నాకు అనుమతి కోరారని, సిటీ బయట అయితే చేసుకోవచ్చని చెప్పినట్లు తెలిపారు. అయినా వినకుండా ఈ రోజు ఉదయం కొందరు టీడీపీ నేతలు ధర్నా చేసేందుకు సిద్ధపడ్డారని వారందరినీ ముందస్తుగా అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం అనుమతితో పస్తే అనుమతి ఇస్తామని, పంచాయితీ ఎన్నికల్లో అరాచకాలు జరిగాయని టీడీపీ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.

హోంమంత్రి సుచరి కీ ఇస్తే ఓ కీలుబొమ్మ

-సజ్జల ఆడిస్త ఆడుతుందన్న వంటపూడి అనిత

గుంటూరు,మార్చి1(ఆర్ఎన్ఎ): ఏపీ హోంమంత్రి సుచరిత కీ ఇస్తే ఆడే ఒక బొమ్మ మాత్రమేనని, ఆ బొమ్మకు సజ్జల రామకృష్ణారెడ్డి లేదా సీఎం జగన్ కీ ఇస్తేనే ఆడుతుందని రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. 20 నెలల రాజారెడ్డి రాజ్యాంగనీలో ఒక్క ఆడపిల్లను కూడా కాపాడుకోలేని పరిస్థితి నెలకొందని అనిత వ్యాఖ్యానించారు. నరసరావుపేటకు చెందిన అనుషని హత్య చేసిన ప్రేమోన్మాది విష్ణువర్ధన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నిందితుడి పేరు పక్కన రెడ్డి అని ఉంటే.. చర్యలు తీసుకోవడానికి పోలీసులు బయపడుతున్నారని అనిత ఎద్దేవా చేశారు. రెడ్డి అని పక్కన తోక ఉంటే రాష్ట్రంలో ఏ అరాచకమైనా చేయవచ్చా అంటూ ప్రశ్నించారు. సాక్షి పేపర్లో మాత్రం నిందితుడి పేరుకి రెడ్డి తీసేసి వార్త రాశారని అనిత చెప్పారు. దిశా చట్టం ఒక దిక్కుమాలిన చట్టమని, కనీసం దిశా చట్టం కూడా కరెక్టుగా తయారు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వ మన్నారు. జగన్ ప్రభుత్వంలో మహిళల మానాలు, ప్రాణాలు రెండూ పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లకి అన్యాయం జరిగితే గన్ కన్నా ముందే జగన్ వస్తాడని ఊదర

కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ నియామకం

రాజన్న సిరిసిల్ల, మార్చి 1: (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది నిమ్మ పల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా పెంతాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా దర్ర రవి మారుపాక లింబయ్య ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల లవన్ కార్యదర్శిలు గా అనుముల నాగరాజు మారుపాక వెంకటేష్ ప్రచార కార్యదర్శిగా బందెల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులుగా మహేందర్ కదిరే కిషన్ గుంటూరు సంజీవ్ నరేష్ తోట రాజు దుసా వెంకటీ సెంచు శేఖర్ రేపాక రాజిరెడ్డి సారెల్ల రాజారాం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్ గడిపెల్లి ఎల్లయ్య ప్రదీప్ బందేల సదానందం నాగండ్ల భూమేశ్ మనోజ్ మనుకా సత్యం బండ సత్తయ్య బక్కయ్య మానుక రాజు అబ్బాస్ మల్లేశం మహమ్మద్ అజీమ్ మనోహర్ తదితరులు పాల్గన్నారు

సంక్షేమ సంఘం విద్యార్థి విభాగంజిల్లా అధ్యక్షుడిగా మోతె రాజు

రాజన్న సిరిసిల్ల, మార్చి 1: (నేటినిజం ప్రతినిధి):రెడ్డి సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూర్మాని లింగారెడ్డి,జిల్లా అధ్యక్షుడు కనిమేని చక్రధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్డి సంక్షేమ సంఘము విద్యార్థి విభాగం రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడిగా మోతె రాజిరెడ్డిని నియమించినట్లు జిల్లా యూత్ అధ్యక్షుడు ఏడుమల భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద రెడ్డి విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ రెడ్డి సంక్షేమ సంఘము బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఇట్టి నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూర్మాని లింగారెడ్డి ,జిల్లా అధ్యక్షుడు కనిమేని చక్రధర్ రెడ్డి ,జిల్లా సలహా దారులు కూర అంజిరెడ్డి,నేవూరి వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

మరో పోరుకు సిద్ధంకండి

రాజన్న సిరిసిల్ల, మార్చి 1: (నేటినిజం ప్రతినిధి):రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు తమ ఓటు తామే వేసుకొని మందకృష్ణ మాదిగ స్థాపించిన మహాజన్ సోషలిస్టు పార్టీని అధికారంలోనికి తీసుకురావటానికి బహుజనులతొపాటు ఓ సీ లోఉన్న పేద లు కూడా ఉద్యమంలో కలిసి మరో పోరాటా నికి ఈ తరుణం ఆసన్నమైందని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం వేములవాడ పట్టణ కేంద్రంలోని చెక్కపల్లి రోడ్డు తెలంగాణ చౌక్ వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ చౌక్ వద్ద మాదిగ అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ కోసం ఎంతోమంది మాదిగ వీరులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా మాదిగ జాతి భవిష్యత్, భావితరాల భవిష్యత్ కోసం తమ ప్రాణాలను అర్పించడం జరిగిందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ, మాదిగ ఉపకులాలను వారి ప్రయోజనాల కోసం ఎన్నికల సమయంలో వర్గీకరణ చేస్తానని ఆయా పార్టీలు ఓట్లు వేయించుకొని మాదిగ, మాదిగ ఉపకులాలను పచ్చి మోసం చేశారని ఆరోపించారు. .ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం లోని సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండా థామస్ మాదిగ, తాండ్రల తిరుపతి మాదిగ, నేదునూరి నర్సయ్య మాదిగ, ఆవునూరి లచ్చన్న మాదిగ, రోమాల నర్సయ్య మాదిగ, మేకల లచ్చన్న మాదిగ, కోరేపు లక్ష్మణ్ మాదిగ, నేదునూరి లచ్చన్న మాదిగ, చంద్రన్న మాదిగ, బాబు మాదిగ, గసికంటి ప్రభాకర్ మాదిగ హిందు హక్కుల పోరాట సమితి సింహాద్రి సింధు తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం గ్రూప్ 4వ వార్షికోత్సవం

ఎస్పీబికి గాయకులతో శుభాంజలి

గల్ఫ్ ప్రైమ్ జర్నలిస్ట్ వాసుదేవరావుకు తొలి పురస్కారం

నెల్లూరు,మార్చి1(ఆర్ఎన్ఎ): కళలు, సమాజసేవా రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించి గౌరవించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ కలపటపు జగన్మోహనరావు స్మారక – శుభోదయం వెలుగు తొలి పురస్కారానికి గల్ఫ్ ప్రైమ్ జర్నలిస్ట్ వాసుదేవరావు ఎంపికయ్యారు. రెండు దశాబ్దాల క్రితం బహ్రెయిన్‌కు ఒక సామాన్య కూలీగా వెళ్లి, పాత్రికేయ రంగంలో ఉన్నత స్థానానికి చేరుకుని, కరోనా సమయంలో గల్ఫ్ భారతీయులకు గణనీయమైన సేవ చేసిన వాసుదేవరావును ఈ అవార్డు వరించింది.

శుభోదయం గ్రూప్ 4వ వార్షికోత్సవం సందర్భంగా కళలు, సామాజిక సేవా రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులకు ప్రత్యేక పురస్కారాలతో గౌరవించేందుకు శుభోదయం గ్రూప్ శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా తెలుగువారి అభిమాన గాయకుడు ఎస్పీబీకి 60 మంది గాయకులతో హృదయాంజలి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. ఈ అవార్డులకు సంబంధించిన సమాచారాన్ని పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం హృదయాంజలి కార్యక్రమం సక్సెస్ మీట్‌లో శుభోదయం గ్రూప్ ఛైర్మన్ కలపటపు శ్రీలక్ష్మీ ప్రసాద్ తెలియజేశారు. 2022 నుంచి ఉత్తమ గాయకుడు, ఉత్తమ గాయని, ఉత్తమ సంగీత దర్శకులు, ఉత్తమ గేయ రచయితతో పాటు, ఉత్తమ వాద్యకళాకారునికి కూడా అవార్డు ప్రదానం చేస్తామన్నారు. 2021లో విడుదలైన తెలుగు చలన చిత్రాల నుంచి నామినేషన్స్ ఆహ్వానించి, ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ గారి నేతృత్వంలోని కమిటీ నిర్ణయించిన వారికి శుభోదయం సంస్థ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంలో అవార్డ్స్ ఇస్తామని శ్రీలక్ష్మి ప్రసాద్ వెల్లడించారు. వీటితో పాటు సంగీతం కోసం జీవితాన్ని అంకితం చేసిన కళాకారునికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఇస్తామన్నారు. ముందుగా గాన గంధర్వుడు పద్మవిభూషణ్ డాక్టర్ శ్రీపతిపండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారి పేరు మీద సంగీత ప్రపంచానికి సేవ చేస్తున్న కళాకారులని సత్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇక దేశ సేవలో కుటుంబాలకు దూరంగా... నిద్రాహారాలు మాని కంటికి రెప్పలా ప్రజలను కాపాడుతున్న జవాన్లలోని తెలుగు రాష్ట్రాల సైనికులు, పోలీసు సోదరుల కుటుంబాల కోసం శుభోదయం వెంచర్‌లలో 10 కేటాయిస్తామని, ఇందులోని స్థలాలను తాము కొన్న ధరలో 50 శాతం ధరకే వారికి విక్రయిస్తామని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తామే భరిస్తామని శ్రీలక్ష్మి ప్రసాద్ తెలిపారు. రాబోయే అన్ని శుభోదయం వెంచర్లలో భారతీయ జెండాతో కూడిన భారత మాత విగ్రహం ఉంటుందని వివరించారు. నగరంలోని శ్రీసత్యసాయి నిగమామంలో ఎస్పీబీకి నివాళిగా 60 మంది గాయనీగాయకులతో శుభోదయం గ్రూప్ ఏర్పాటు చేసిన హృదయాంజలి కార్యక్రమం అద్యంతం బాలు స్మృతిపథంలో సాగింది. ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆహూతులను విశేషరీతిలో ఆకట్టుకుంది. గాయనీగాయకులు తమ గానంతో పాటు ఎస్పీబీతో తమ అనుభవాలు, అనుభూతులను పంచుకుని సభలో ఆర్ద్రత నింపారు.

వామన్ రావు దంపతుల హత్య దర్యాప్తు

విశాఖ నుంచి వచ్చిన గజ ఈతగాళ్లతో కత్తుల వేట

పెద్దపల్లి,మార్చి1(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హైకోర్టు న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతున్నది. హత్యకు ఉపయోగించిన వేటకొడవళ్లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. హత్యకు వినియోగించిన కొడవళ్లను నిందితులు సుందిళ్ల బ్యారేజ్‌లో 59 –60 పిల్లర్ల మధ్య పడేసినట్లు చెప్పారు. దీంతో విశాఖపట్నం నుంచి గజ ఈతగాళ్లను రప్పించిన పోలీసులు వారి సాయంతో బ్యారేజీలో ఆదివారం గాలింపు చేపట్టారు. చీకటిపడి గాలింపు చర్యలకు ఆటంకం కలగడటంతో నిలిపేశారు. ఇవాళ ఉదయం నుంచి తిరిగి గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, అయస్కాంతాల సాయంతో కత్తుల కోసం గాలించారు. గాలింపు చర్యలను పెద్దపల్లి డీసీపీ రవీందర్, మంచిర్యాల డీసీపీ ఉదయ్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట యువతి ఆత్మహత్యాయత్నం

కరీంనగర్,మార్చి1(ఆర్ఎన్ఎ): పోలీస్‌స్టేషన్ ఎదుట ఓ యువతి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. జిల్లాలోని ఇల్లంతకుంట మండల పోలీస్‌స్టేషన్ ఎదుట ఆ యువతి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేసింది. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చిట్యాల సంధ్య, కేశవపట్నం మండలం ఎప్పలపల్లి గ్రామానికి చెందిన అన్నేసంతోష్ అనే యువకుడు ప్రేమించికుని పెళ్ళి చేసుకున్నారు. అయితే వీరిద్దరూ వేర్వేరు కులాలకు చెందిన వారు కావడంతో గ్రామ పెద్దలు అభ్యంతరం తెలిపారు. దీంతో గ్రామ పెద్దమనుషులు వీరి కులాంతర వివాహంపై పంచాయతీ పెట్టించారు. సాఫీగా సాగిపోతున్న తమ కాపురంలో తనది వేరే కులం అంటూ గ్రామ పెద్దలు కాపురంలో విభేదాలు సృష్టించారని బాధిత యువతి ఆవేదన చెందింది. ఈ అవమానాన్ని భరించలేక

యువతి ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీస్‌స్టేషన్ ఎదుట నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అక్కడ ఉన్నవారు వెంటనే ఆ యువతిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాణిదేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: మంత్రి

మహబూబ్‌నగర్,మార్చి1(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణీదేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా..జిల్లాలోని హన్వాడ మండల కేంద్రంలో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహాలపై పట్టభద్రులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకొని సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. సురభి వాణీదేవి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.

వృద్ధురాలు దారుణహత్య

నంగారెడ్డి,మార్చి1(ఆర్ఎన్ఎ): జిల్లాలోని జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం గ్రామంలో వృద్ధురాలి దారుణ హత్య కలకలం రేపింది. అంతమ్మ (65) అనే వృద్ధురాలిని గుర్తు తెలియని దుండగులు ఇంట్లోనే హతమార్చారు. ఇంట్లో పనిచేసే వారే డబ్బు, నగల కోసం హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వృద్ధురాలు ఒంటరిగా ఉంటుండటంతో ఘాతానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఓ మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

డబ్బులు వసూలు చేస్తున్న మహిళల అరెస్ట్

మేడ్చల్,మార్చి1(ఆర్ఎన్ఎ): ఘట్‌కేసర్ రోడ్లపై స్వచ్ఛంద సంస్థ అంటూ డబ్బులు వసూలు చేస్తున్న యువతులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. ఈజీ మనీకి అలవాటు పడిన వీరు జాతీయ రహదారిపై వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్టు పోలీసులు చెబుతున్నారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ జాతీయ రహదారిపై ఇది చోటు చేసుకుంది. ఐదు బృందాలుగా ఏర్పడిన ఆరుగురు అమ్మాయిలు, జాతీయ రహదారి, నిర్మానుష ప్రాంతాలను టా÷-గ్గ÷ట్ చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ముసుగులో ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని.. డబ్బులు ఇవ్వని వాళ్ళను బెదిరిస్తున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణకు తీరని ద్రోహం

50 లక్షల ఉద్యోగాలు ఇచ్చే ఐటీఐఆర్ ఏర్పాటులో విఫలం

బిజెపి నేతలు డబ్బుల సంచులతో సంచారం

మండిపడ్డ పిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్,మార్చి1(ఆర్ఎన్ఎ): తెలంగాణకు టీఆర్ఎస్, బీజేపీలు తీరని ద్రోహం చేస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 50 లక్షల ఉద్యోగాలు ఇచ్చే ఐటీఐఆర్‌ను టీఆర్ఎస్ ఏర్పాటు చేయలేకపోతోందని ఆయన విమర్శించారు. తెలంగాణలోని భద్రాచలం రామమందిర్ భూముల బీజేపీ ఆంధ్రకు ఇచ్చి అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. బీజేపీ దేశానికి, రాష్ట్రానికి ఏమి చేయకపోగా డబ్బుల సంచులు పట్టుకొని కాంగ్రెస్ నాయకుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్పాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సామాన్య ప్రజలు వంటగ్యాస్ వాడే పరిస్థితి లేకుండా ధరలు పెంచేశారు. బీజేపీ ఘనకార్యం వల్ల ఎల్పీజీ గ్యాస్ మూడింతలు పెరిగి 850 రూపాయలు అయింది. ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ సామాన్య ప్రజల జీవితాలతో ఆడుకుంటన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఈ స్థాయిలో పెంచడం దుర్మార్గమైన చర్య. పక్క రాష్ట్రాల్లో ఎల్పీజీ గ్యాస్‌పై సబ్సిడీ ఇస్తున్నట్లుగా కేసీఆర్ ఇక్కడ ఇవ్వడం లేదు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజల పక్షాన నిలబడి ధరల పెరుగుదలపై పోరాడుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే కేసీఆర్ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడం పై నేను రిటన్ కంప్లైంట్ ఇస్తా, చర్యలు తీసుకునే ధైర్యం బీజేపీకి ఉందా టీబీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నిజానికి సంజయ్, కేసీఆర్ వేరువేరుగా కనిపించినప్పటికీ ఇద్దరూ ఒక్కటేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్‌కు కేసీఆర్ హాజరు కాకుండా, హాజరు పట్టికలో కేసీఆర్‌కు బదులు మరోకరితో సంతకాలు చేయించారు. కేసీఆర్ పార్లమెంట్‌కు ఎన్నిసార్లు హాజరయ్యారు? సంతకాలు ఏవరివి? బండి సంజయ్ ఫోరెన్సిక్ టెస్ట్ చేపించగలడా? కేసీఆర్ చదువుకుంది బీఏ. కానీ ఎంఏ చదువుకున్నట్లు పార్లమెంట్‌కు సమాచారం ఇచ్చారు. బండి, కారు ఒక్కటే. కేసీఆర్‌ను సంజయ్‌ను వేరు వేరుగా చూడలేమఅని ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు

ప్రాణాంతకం 'ఒంటరితనం'...!

వేగవంతమైన నేటి ఆధునిక డిజిటల్ జీవనశైలిలో సమయం సన్నపూసైనట్లు మానవాళి ఉరుకులు పరుగుల దినచర్యతో సతమతం అవుతున్నారు. మన వ్యక్తిగత జీవిత ఆలోచనలకు మనకే సమయం లేకుండా పోయింది. జనసంద్రంలో సంచరిస్తున్నా ఒంటరి వాడిననే భయంకర ఉచ్చులో తొలియకుండానే పడిపోతున్నాం. ఒంటరితనం అనే భావన ప్రాణాంతకంగా మారుతోంది. మన చుట్టు జనులున్నా ఏకాకిగా ఉన్నామనే మానసిక భావన మనలను కుదుపేస్తున్నది. ఒంటరితనం జీవితంలోని బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఏ దశలోనైనా ఎదురు కావచ్చు. ఒంటరితనమనే భావన దీర్ఘకాలం కొనసాగితే తీవ్రమైన శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల జపాన్‌లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం అక్టోబర్ 2020 మాసంలో కరోనాతో 1,765 మంది జపనీయులు మరణించగా, ఆత్మహత్యలతో 2,153 మంది ప్రాణాలు కోల్పోయారని బయట పడింది. పలు దేశాల్లో కోవిడ్ కారణ మరణాలను మించి ఆత్మహత్యలు జరుగుతున్నాయిని తెలుస్తున్నది. 2017లోని వివరాల ప్రకారం బ్రిటన్‌లో 90 లక్షల మంది ప్రజలు ఒంటరితనం ఉచ్చులో పడిన వారేనని తేలింది. ఆత్మహత్యల ప్రధాన కారణాలలో ఒంటరిగా ఉన్నామనే భావనే ముఖ్యమైనదని గమనించిన యూకె ప్రభుత్వం 2018లోనే 'ఒంటరితనం మంత్రిత్వశాఖ (మినిస్టర్ ఆఫ్ లోన్లీనెస్)'ను ఏర్పాటు చేసింది. జపాన్‌లో గత 11 సంవత్సరాల గణాంకాలతో పోల్చితే కరోనా కాలంలో ఒంటరితనం వల్ల మరణించిన వారు ఎక్కువని నిర్ధారణ అయినది. ఈ పరిస్థితులను గమనించిన జపాన్ ప్రభుత్వం కూడా ఇటీవల 'ఒంటరితనం మంత్రిత్వశాఖ'ను ఏర్పాటు చేసి ఒంటరితనాన్ని ఛేదించి, ఆత్మహత్యలను నిలువరించే ప్రయత్నాలు మె?దలు పెట్టింది. ఇదే ఆలోచనలో ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా 'మినిస్ట్రీ ఆఫ్ లోన్లీనెస్' ఏర్పాటు చేయాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

వృద్ధులలో ఒంటరితనం...

వయోవృద్ధుల్లో ఒంటరితనం అనే భావన అధికంగా ప్రకటితం అవుతున్నది. ఒంటరితనం 8 మిలియన్లకు పైగా వృద్ధులను ప్రభావితం చేస్తున్నది. ఉమ్మడి కుటుంబాలు తొలగి చిన్న న్యూక్లియర్ కటుంబాలు వెలుస్తున్నాయి. పిల్లలు చదువులతో పాటు ఇంటర్నెట్‌లో సమయం వెచ్చించగా, పెద్దలు ఉద్యోగ ఉపాధుల ప్రవాహంలో గడుపుతున్నారు. ఇంట్లో ఉన్న వృద్ధులతో ప్రేమను పంచుకునే కుటుంబ సభ్యులు మరియు ఇరుగు పొరుగు కరువైనారు. దీనికి తోడుగా అనారోగ్య సమస్యలు ఒంటరి భావనను పెంచుతాయి. వృద్ధుల్లో జీవిత భాగస్వామిని కోల్పోయిన వారి ఒంటరితనం స్థితి మరింత దుర్భరంగా ఉన్నది. చుట్టూ జనం ఉన్నప్పటికీ ఒంటరినే అనే భావన మనసులో మెదిలిన క్షణం నుంచే ఆరోగ్యానికి హాని మె?దలవుతుంది. అర్హత లేని వసతులు, వస్తువులను ఆశించినపుడు ఒంటరి భావన కలుగుతుంది. ఒంటరితనాన్ని ఆశ్రయిస్తే మరణానికి చేరువ అయినట్లే అని నమ్మాలి. ఒంటరితనం అనేది మనకు మనమే వేసుకునే శిక్ష మాత్రమే. దీనిలోంచి బయట పడటానికి ధైర్యం, ఆత్మవిశ్వాసం మరియు ఆశావహ జీవనవిధానం ఉపకరిస్తాయని తెలుసుకుందాం. కరోనా వ్యాప్తి అనంతరం ఒంటరితనం పెరిగిందని, దానిని జయించడానికి డబ్బు అవసరం లేదని తెలుసుకుందాం.

మానసిక ఆరోగ్య సమస్యలు...

మానవ సంబంధాలు పలుచబడటంతో అనేక మానసిక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలుస్తున్నది. ఒంటరితనం ఫలితంగా అనవసర ఆందోళన, ఒత్తిడి, చిరాకు, కోపం, నిరాశ, నిస్సహాయత మరియు శత్రుత్వ ధోరణి పెరుగుతాయి. ఆత్మన్యూనత, తీవ్ర భయాందోళనలు, శబ్ద వాసనల సున్నితత్వం, ప్రేరణ లోపించడం, ఇంద్రియ నిగ్రహం కోల్పోవడం జరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శ్రద్ధ సన్నగిల్లుతాయి. మతి స్థిమితం కోల్పోవడం, హింస ప్రకోపాలు, సామాజిక ఉపసంహరణ, మరణ భయం మరియు ఆత్మహత్యలు లేదా స్వీయ హాని ఒంటరితనం వల్ల బయట పడతాయి. ఒంటరితనం భావన డిప్రెషన్‌కు దారి తీస్తుంది. సహవాసం లేనప్పుడు మానసిక ఆరోగ్య తీవ్రంగా దెబ్బతింటుంది.

శారీరక ఆరోగ్య సమస్యలు...

ఒంటరితనం తీవ్రరూపం దాల్చినపుడు శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితం అవుతుందని రుజువు అయ్యింది. కంటి చూపు మందగించడం, తీవ్ర తలనొప్పి, అజీర్ణం, అధిక చెమట, అలసట, బద్ధకం, మైకం కమ్మడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండె దడ, జన్యుపరమైన సమస్యలు, వెలుతురు పట్ల సున్నితత్వం, ఆకలి కోల్పోవడం, బరువు తగ్గడం జరుగుతుంది. కండరాల మరియు కీళ్ళ నొప్పులు జనిస్తాయి. చేతులు వణకడం, నిద్ర లేమి లాంటి ప్రతికూలతలు కనబడతాయి. శారీరక శ్రమ లోపించినపుడు బిపి, షుగర్ మరియు గుండె సంబంధ జబ్బులు ఒంటరితనంతో తీవ్రరూపం దాల్చుతాయి. అలవాట్లు మారడం, వ్యాధినిరోధకశక్తి తగ్గడం, సమయపాలన లేకపోవడం వంటివి ఒంటరితనం ఫలితంగా బయట పడతాయి.

ఒంటరితనాన్ని జయించడం...

నా జీవితం నా కోసమే అని, ఇతరుల కోసం కానే కాదనే భావన ఆనందమయ క్షణాలను ఇస్తుంది. ఒంటరితనాన్ని దూరం చేయడానికి ఇష్టమైన సంగీతం వినడం, ధ్యానం చేయడం, బంధుమిత్రులతో మాట్లాడడం, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడం మంచి ఫలితాలను ఇస్తుంది. ఇష్టమైన పనులకు అధిక సమయాన్ని వెచ్చిస్తూ, పెంపుడు జంతువులతో గడపడం అలవాటు చేసుకోవాలి. అభిరుచులను మెరుగు పరుచుకోవడం, సృజనాత్మకతకు సమయాన్ని వెచ్చించడం సూచించబడింది. ఆధ్యాత్మిక చింతన మనసుకు ఊరటను ఇస్తుంది. మానవ సంబంధాలను స్వచ్ఛందంగా పెంచుకోవడం, ఫోన్‌లో సరదాగా మాట్లాడడంతో పాటు మంచి చెడులను పంచుకోవడం లాంటివి మంచి మేలు చేస్తాయి. మనతో మనం పాజిటివ్‌గా ముచ్చటించడం, జీవితంలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించడం అలవర్చుకోవాలి. ఎల్లవేళల ఉల్లాసంగా ఉండడం, ప్రతికూతలను తేలికగా తీసుకోవడం, నవ్య అభిరుచులను ప్రోత్సహించడం, విజయవంతమైన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం లాంటివి ఒంటరితనపు దుష్ప్రభాలను తగ్గిస్తాయి. ఆన్‌లైన్ చర్చల్లో పాల్గొనడం, అవసరమని భావించినపుడు మానసిక వైద్యుడి సలహాలు తీసుకోవడం, సన్నిహితులతో అన్ని విషయాలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలి. సన్నిహితులు, సమవయస్కులతో సమయాన్ని గడపడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇష్టమైన అభిరుచులు/పనులు చేయుటకు ఒంటరితనాన్ని కోరుకోవడాన్ని ఏకాంతంగా వర్ణించవచ్చు. ఏకాంత సాధనతో అద్భుతాలు చేసిన వారు కూడా మన ముందు ఉన్నారు. ఆధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో ప్రతి రోజు కొన్ని నిమిషాలు ఏకాంతంగా ఉంటూ, మన గురించి మనమే అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. మన ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరితో, ముఖ్యంగా వృద్ధులతో మనస్ఫూర్తిగా మాట్లాడుదాం, వారి అభిప్రాయాలను గౌరవిద్దాం. అతి తేలికగా తీసుకునే ఒంటరితనం చాలా ప్రమాదకరమైనది మాత్రమే కాదు, ప్రాణాంతకం కూడా అని తెలుసుకొని జాగ్రత్త పడదాం, ఒంటరితనాన్ని ఓడిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

శంభాజీ చిత్ర నిర్మాణం కోసం రాజాసింగ్ యత్నం

శంభాజీ చిత్ర నిర్మాణం కోసం రాజాసింగ్ యత్నం

–నిర్మాత దొరికితే సినిమా తీస్తానన్న బిజెపి ఎమ్మెల్యే

రాజా సింగ్.. రాష్ట్ర రాజకీయాల గురించి ఆసక్తి ఉండే వారికి ఈ పేరు గురించి ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఒక గోరక్షకుడిగా గోవుల అక్రమ రవాణాపై తిరగబడుతున్నారు రాజా సింగ్. రియల్ లైఫ్ లో ఎన్నో పోరాటాలు చేసిన ఈయన ఇప్పుడు రీల్ లైఫ్ లోకి వస్తున్నాడు. శంభాజీ మహా రాజ్ జీవిత గాధ ఆధారంగా సినిమాను తీయనున్నారు. అందులో శంభాజీ పాత్రను పోషించబోతున్నాడు రాజా సింగ్.

ఈ సందర్భంగా సినిమా గురించి కొన్ని విశేషాలు చెబుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి అందరికీ తెలుసు కానీ ఆయన కుమారుడు శంభాజీ గురించి మాత్రం ఎవరికీ తెలియదు. శివాజీ మరణించిన తర్వాత .. ఔరంగజేబు సామ్రాజ్యంపై శంభాజీ దాడి చేసి 120 కోటలను స్వాధీనం చేసుకున్నారు. శంభాజీ చరిత్ర చాలా బాగుంది. ఆయన జీవిత గాధపై సినిమా చేయాలని.. అందులో నేనే నటించాలని అనుకున్నానని చెప్పాడు రాజా సింగ్. అప్పట్లో ఆయన ఫిజిక్ ఎలా ఉండేదో అలాంటి బాడీ కోసం కసరత్తులు చేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు రాజా. తెలుగు, హిందీ, మరాఠీ సహా మొత్తం 4 భాషల్లో సినిమా తీయనున్నట్లు చెప్పాడు రాజా సింగ్. ప్రస్తుతం నిర్మాత కోసం వెతుకుతున్నామని రాజా సింగ్ చెప్పారు. నిర్మాత దొరికితే వెంటనే చిత్రీకరణ ప్రార